Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

http://Epepar.telanganaveena.com | గురువారం మే 29 2025 | సంపుటి:2 | సంచి 240 | హైదరాబాద్ | పేజీలు:8 | రూ.3/-








## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న

# బీఆర్ఎస్

### ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం

- కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ
- బీఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడికక్కడ నిలదీయండి
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు
- ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన రేవంత్

**తెలంగాణవీణహైదరాబాద్,**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని -మిగతా 2 లో







## పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో నేడు మాక్ డ్రిల్స్

- హర్యానాలో రాత్రికి బ్లాక్ అవుట్
- ప్రజలను అప్రమత్తం చేసిన కేంద్రం

**తెలంగాణవీణన్యూఢిల్లీ,**

సరిహద్దు రాష్ట్రాల్లో మరోమారు గురువారం మాక్ డ్రిల్స్ నిర్వహించ బోతున్నారు. పాక్‌తో యుద్ధం ఆగినా.. రెండు దేశాల మధ్య పరిస్థితులు మాత్రం నివురుగప్పిన నిప్పులాగే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే మాక్ డ్రిల్స్ మళ్లీ మొదలవ్వనున్నాయి. గురువారం పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. గుజరాత్, -మిగతా 2 లో



## హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్

### సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం

**హైదరాబాద్,**

తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్‌బీ పట్టా పొందారు.

-మిగతా 2 లో



### మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై

## మండిపడ్డ కేటీఆర్

- అది ఎన్‌డిఎ నివేదిక అంటూ విమర్శలు
- కేసీఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఆరోపణలు

**తెలంగాణవీణ హైదరాబాద్,**

మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ–) ఇచ్చిన నివేదికను ఎన్‌డిఎ వేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోపణలను ఎల్ అండ్ టీ ఖండించండం -మిగతా 2 లో

## జూన్ 2న రాజీవ్ యువవికాస కార్యక్రమం

### లబ్దిదారులకు మంజూరు లేఖలు అందించాలి



- జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం

**తెలంగాణవీణహైదరాబాద్,**

రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు -మిగతా 2 లో


## మళ్లీ కరోనా కలకలం..

- చండీగఢ్‌లో వైరస్‌తో ఒకరు మృతి..!



**న్యూఢిల్లీ,**

కరోనా మహమ్మారి మళ్లీ కలకలం సృష్టిస్తున్నది. గత కొద్ది నెలలుగా స్తబ్దుగా ఉన్న వైరస్ మళ్లీ రూపం మార్చుకొని విరుచుకుపడుతున్నది. గత కొద్దిరోజులుగా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో కేసులు నమోదయ్యాయి. తాజాగా చండీగఢ్‌లో కరోనా వైరస్‌తో ఓ వ్యక్తి మృతి చెందాడు. చండీగఢ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ



### రాజ్యసభకు

## కమల్ హాసన్..

### సపోర్టు ఇవ్వనున్న డీఎంకే

**తెలంగాణవీణచెన్నై**

ఫిల్మ్ స్టార్ కమల్ హాసన్ .. రాజ్యసభకు ఎంట్రీ ఇవ్వనున్నారు. పార్లమెంట్ పెద్దల సభపై ఆయన కన్నేసినట్లు తెలుస్తోంది. ద్రావిడ మున్నేత కజగం(డీఎంకే) సపోర్టుతో హీరో కమల్.. రాజ్యసభలోకి ప్రవేశించే అవకాశాలు ఉన్నాయి. కమల్‌హాసన్‌ను ఎగువ సభకు పంపాలన్న అంశంపై మక్కల్ నీది మాయిమ్ పార్టీ తీర్మానం చేసినట్లు తెలుస్తోంది. మరో వైపు ఇటీవల -మిగతా 2 లో

### పార్టీలో నిజమైన

## కార్యకర్తలే సుప్రీం

### కార్యకర్తలే అధినేతలుగా మహానాడు

**కోవర్టు రాజకీయాలు సహించేది లేదు**

**వైఎస్ వివేకా హత్యలో నన్నే మోసం చేయాలని చూశారు**

**మహానాడు రెండోరోజు ప్రసంగంలో చంద్రబాబు**

**తెలంగాణవీణకడప,**

కార్యకర్తలే నా హై కమాండ్.. వారే సుప్రీం అని టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీలో వారికే పెద్దపీట అన్నారు. టీడీపీ మహానాడులో రెండో రోజు ఆయన మాట్లాడుతూ.. మళ్లీ జన్మ ఉంటే తెలుగు గడ్డపై పుడతా అన్నారు.. కార్యకర్త నా హై కామాండ్.. కార్యకర్తే నా -మిగతా 2 లో





# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు. వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్సలర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

# పార్టీలో నిజమైన కార్యకర్తలే సుప్రీం

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీం అని స్పష్టం చేశారు.. తొలిసారిగా 65 మంది యువతకు సీట్లు ఇచ్చాం... ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచారని గుర్తుచేశారు.. లోకేష్ 6 శాసనాలు ప్రవేశ పెట్టారు.. ఆయనకు ఉన్న నాలెడ్జితో మంచి ఆలోచనలు చేస్తున్నారు.. టీడీపీ కొత్తతరహా పరిపాలనకు శ్రీకారం చుట్టింది.. ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయం తీసుకుంటున్నాం అన్నారు.. కార్యకర్తలే అధినేతలుగా మహానాడు నిర్వహిస్తున్నాం.. కొన్ని నియోజకవర్గాల్లో ఓడినా మెజార్టీ వచ్చిందని వెల్లడించారు.. ఇక, గుండె పోటుతో వివేకానంద రెడ్డి మృతి చెందారు... ఆ నాడు నేనుకూడా నమ్మాను.. గొడ్డలితో నరకడం వల్ల మెదడు కూడా బయటకు వచ్చినా దాచారు అంటూ వైఎస్ వివేకా హత్య కేసుపై చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఆ రోజు సాయంత్రానికి అనేక మలుపులు తిప్పింది ఎవరో మీకు తెలుసు... మరుసటి రోజు నారాసుర రక్త చరిత్ర అని రాశారని ఫైర్ అయ్యారు. వివేకా హత్య కేసు విషయంలో నాలాంటి నాయకుణ్నే మోసం చేయగలిగారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని ప్రచారం చేశారు.. అందరిలా నేనూ నమ్మాను. సాయంత్రానికి గొడ్డలిపోటు- విషయం బయటకి వచ్చింది. నాపై నెపం వేసేందుకు దుష్ప్రచారాలు చేశారని చంద్రబాబు మండిపడ్డారు. అయితే, మన దగ్గర ఉండే కొందరు కోవర్టు రాజకీయాలు చేస్తున్నారు.. తప్పులు చేసే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.. నేరస్తులు ఖబడ్దార్.. నా వద్ద మీ ఆగడాలు సాగవు.. కోవర్టులతో రాజకీయాలు చేస్తే ఉరుకోను అని వార్నింగ్ ఇచ్చారు.. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పార్టీ నేతలకు సూచించారు సీఎం చంద్రబాబు.. పార్టీలోకి వలస పక్షులు వస్తాయ్.. పోతాయ్.. నిజమైన కార్యకర్త శాశ్వతంగా ఉంటాడని తెదేపా చంద్రబాబు అన్నారు. నేరస్థులు చేసే కనికట్టు- మాయపై అందరూ అప్రమత్తంగా ఉండాలి. కోవర్టులను పార్టీలోకి పంపాలనుకుంటే మీ ఆటలు సాగవు. సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై దుష్ప్రచారాలు చేస్తే సహించం. ఆడబిడ్డలపై అసభ్యంగా ప్రవర్తించే వారికి అదే చివరి రోజు అవుతుందని చంద్రబాబు అన్నారు.

## మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సంతోషమన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ- సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ- పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు- లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీ-వల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టు-కుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్-బీజేపీ.. ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ- అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి.

# మళ్లీ కరోనా కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రిలోని సెక్టార్-32లో బుధవారం 40 సంవత్సరాల వ్యక్తి కొవిడ్ బారినపడి చనిపోయాడని ఓ అధికారి తెలిపారు. జీఎంసీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ జీపీ థామి ధ్రువీకరించారు. రోగిని లూథియానా నుంచి రిఫర్ చేశారని.. రెండురోజుల కిందట శ్వాసకోశ సమస్యలతో ఆసుపత్రిలో చేరాడని.. మంగళవారం పరీక్షలు చేయగా కొవిడ్ పాజిటివ్‌గా తేలిందన్నారు. బుధవారం సదరు వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొన్నారు. కొవిడ్ నేపథ్యంలో ప్రత్యేకంగా ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదరు రోగి మంగళవారం ఆసుపత్రిలో చేరాడని.. అతనికి కొవిడ్ సోకినట్లుగా నిర్ధారణ అయ్యిందని.. బుధవారం తెల్లవారు జామున పరిస్థితి విషమించి ఉదయం 4 గంటలకు మరణించినట్లు పేర్కొన్నారు. మృతుడి స్వస్థలం యూపీలోని ఫిరోజాబాద్ అని పేర్కొన్నారు. కొంతకాలంగా శ్వాసకోశ సమస్య, జ్వరంతో బాధపడుతున్నాడని పేర్కొన్నారు. కొవిడ్‌తో మరికొందరు ఇక్కడికి వస్తారని అనుమానం వ్యక్తం చేశారు. అయితే, సదరు వ్యక్తికి సోకిన వేరియంట్ గుర్తించి ఇంకా ఏమీ తెలియలేదని సూపరింటెండెంట్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. భారత్‌లో సోమవారం వెయ్యికిపైగా యాక్టివ్ కొవిడ్ కేసులు ఉన్నట్లుగా కేంద్ర రోగ్యమంత్రిత్వ శాఖ పేర్కొంది. అత్యధికంగా యాక్టివ్ కేసులు కేరళలో 430 ఉండగా.. మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్నాటకలో అత్యధికంగా ఉన్నాయి.ద

# రాజ్యసభకు కమల్ హాసన్..

(మొదటి పేజీ తరువాయి)

కమల్ చేసిన ఓ కామెంట్ వివాదాస్పదమైన విషయం తెలిసిందే. డీఎంకే తమ పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థల పేర్లను ప్రకటించింది. అడ్వకేట్ విల్సన్, ఎస్ఆర్ శివలింగం.. డీఎంకే అభ్యర్థులుగా రాజ్యసభలో పోటీ చేయనున్నారు. ఒప్పందం ప్రకారం మరో సీటును కమల్ పార్టీకి డీఎంకే ఇచ్చేసింది. తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ నటుడు కమల్‌హాసన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తాను నటించిన థగ్‌లైఫ్ సినిమా ఆడియో విడుదల సందర్భంగా చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'నా జీవితం, నా కుటుంబం తమిళ భాష' అని పేర్కొన్నారు. 'నటుడు శివరాజ్‌కుమార్ మరో రాష్ట్రంలో నివసిస్తున్న నా కుటుంబ సభ్యుడు. అందుకే ఆయన ఈ రోజు ఇక్కడ ఉన్నారు. అందుకే నా ప్రసంగం మొదలుపెట్టేటప్పుడు.. నా జీవితం, నా కుటుంబం తమిళ భాష అని చెప్పా. మీ భాష (కన్నడ) తమిళ నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారు' అని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు. అయితే తమిళం నుంచి కన్నడ పుట్టిందన్న కమల్ వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమన్నాయి.

# పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో నేడు మాక్ డ్రిల్స్

(మొదటి పేజీ తరువాయి)

రాజస్థాన్, పంజాబ్, జమ్మూకాశ్మీర్‌లలో అధికారులు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. హర్యానా ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ' ఆపరేషన్ షీల్డ్' పేరిట మాక్ డ్రిల్స్ నిర్వహించనుంది. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి మాక్ డ్రిల్ మొదలవుతుంది. మొత్తం 22 జిల్లాల్లో అధికారులు మాక్ డ్రిల్స్ నిర్వహించ నున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితులకు సిద్ధంగా ఉండటం కోసం ఈ మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. హర్యానాలోని కీలక ప్రాంతాల్లో రాత్రి 8 గంటల సమయంలో 15 నిమిషాల పాటు- బ్లాక్ అవుట్ ఉండనుంది. విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో నిలిచిపోనుంది. అయితే, హాస్పిటల్స్, ఫైర్ స్టేషన్స్, పోలీస్ స్టేషన్స్‌కు ఇందులో మినహాయింపు ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదులకు, వారికి సాయం చేస్తున్న పాకిస్తాన్‌కు సరైన విధంగా బుద్ధి చెప్పడానికి భారత ప్రభుత్వం సిద్ధమైంది. భారత ప్రజలకు యుద్ధం జరగొచ్చంటూ హింట్ ఇచ్చేసింది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించింది. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదుల ఏరివేత మొదలెట్టింది. మే 7వ తేదీన పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై ఎయిర్‌ఫోర్స్ దాడులు చేసింది. దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు చనిపోయారు. ఉగ్రవాదుల్ని చంపటంతో పాకిస్తాన్ తట్టు-కోలేకపోయింది. యుద్ధానికి కాలు దువ్వింది. 3 రోజుల పాటు- యుద్ధం జరిగింది. రెండు దేశాల మధ్య జరిగిన ఈ యుద్ధంలో పాక్ దారుణంగా దెబ్బతింది. చివరకు కాళ్ల బేరానికి వచ్చింది.

## హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్

(మొదటి పేజీ తరువాయి)

1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

## జూన్ 2న రాజీవ్ యువవికాస కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించ నున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, లబ్ధిదారులకు నిజమైన లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల ఎంపిక ఉండాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తద్వారా ఎంచుకున్న యూనిట్ల ద్వారా యువతి యువకులకు ఆదాయ వనరుగా, లబ్ధిదారుని కుటుంబం ఆర్థికంగా బలపడే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తొడ్పడాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దశల వారిగా జరిగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు శిక్షణ, క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వరకు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తర్నికల్, కొట్ర గ్రామాల్లోమెడికల్ కిట్లు పంపిణీ



**తెలంగాణవీణ కల్వకుర్తి**

కల్వకుర్తి పట్టణ పరిధిలోని తర్నికల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, దేవయ్య, మాజీ కో ఆప్షన్ రుక్కుద్దీన్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, జంపుల కృష్ణయ్య, నరసింహ, పేర కృష్ణయ్య, పరశురాములు, శ్రీకాంత్, జగదీష్, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వెల్దండ మండల పరిధిలో ని కొట్ర గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కి ట్లని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్, పోనుగంటి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ రాములు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, సత్యనారాయణ, నాయకులు భూపతిరావు, దశరథం, కన్నారావు, షాంపూరి జంగయ్య, అంగన్వాడి సిబ్బంది, వరూధిని, ఊర్మిళ, ఆశా వర్కర్ మంగమ్మ, గ్రామ పెద్దలు మరియు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811



# ఏపీ లో నైరుతి రాకతో భారీ వర్షాలు

## హెచ్చరిక చేసిన విపత్తు నిర్వహణ సంస్థ



**తెలంగాణవీణ అమరావతి,**

నైరుతి ఋుతుపవనాలు బుధవారం నాటికి ఆంధ్రప్రదేశ్ అంతటా పూర్తిగా విస్తరించాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. దీని ప్రభావంతో రానున్న రెండు రోజులు కోస్తాంధ్రలో భారీ వర్షాలతో పాటు-గా ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వచ్చే ఛాన్స్ ఉన్నందున గోదావరి, నాగావళి, వంశధార నదీ పరివాహక లోతట్టు- ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై వరద ప్రభావిత జిల్లాల అధికారా యంత్రాంగానికి ఇప్పటికే సూచనలు జారీ చేశామని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కాగా, హోం,విపత్తు నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల ప్రకారం నదీ తీరాలు, సరస్సులు, చెరువులు, కాలువల్లో మునిగిపోయే ప్రాంతల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు-చేయాలని జిల్లా కలెక్టర్లకు ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచనలు జారీ చేసినట్లు- తెలిపింది. ఈ హెచ్చరిక బోర్డుల్లో భద్రతా సూచనలు, సహాయం కోసం అత్యవసర నెంబర్ల సమాచారం ఉంచాలని వెల్లడించింది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అలాగే, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే ఛాన్స్ ఉందన్నారు. అయితే, శుక్రవారం (మే30) నాడు అల్లూరి సీతారామరాజు, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొనింది.

# సనా ఎయిర్‌పోర్ట్‌పై ఇజ్రాయెల్ దాడులు..

## -విమానాలు ధ్వంసం



**తెలంగాణవీణ యెమెన్**

యెమెన్ లోని హౌతీ రెబల్స్ ఆధీనంలో ఉన్న సనా ఎయిర్‌పోర్ట్‌పై ఇజ్రాయెల్ దళాలు మరోసారి విరుచుకుపడ్డాయి. ఎయిర్‌పోర్ట్‌లోని విమానాలను ఐడీఎఫ్ ఫైటర్ జెట్లు ధ్వంసం చేశాయి. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి తాజాగా ప్రకటించారు. సనా ఎయిర్‌పోర్ట్ లోని హౌతీ ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు చేసినట్లు తెలిపారు. హౌతీల చివరి విమానాన్ని కూడా ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఇజ్రాయెల్‌పై దాడులు చేసేవారెవరైనా సరే భారీ మూల్యం చెల్లించాల్సిందే అని ఈ సందర్భంగా హెచ్చరించారు.యెమెన్‌లోని హౌతీ రెబల్స్ పాలస్తీనాలోని హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడులు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది మే నెలలో హౌతీ రెబల్స్ ప్రయోగించిన క్షిపణులు బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో పడ్డాయి. దీంతో కొన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇక మంగళవారం హౌతీ రెబల్స్ ఇజ్రాయెల్‌లోని లక్ష్యాలపై రెండు క్షిపణులతో దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడులకు టెల్ అవీవ్ తాజాగా ప్రతీకార దాడులు చేపట్టింది. సనా ఎయిర్‌పోర్ట్‌లోని హౌతీ ఉగ్రవాదులే లక్ష్యంగా ఐడీఎఫ్ ఫైటర్ జెట్లు విరుచుకుపడ్డాయి.


GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811
9703024024


# అస్తవ్యవస్తంగా ముంబై డ్రైనేజీ వ్యవస్థ

**-భారీ వర్షం పడితే సముద్రం తలపించేలా వీధులు**
**-పాలకుల చిత్తశుద్ధి లోపంతో ప్రజలకు అవస్థలు**




**తెలంగాణవీణ ముంబై**

ముంబై మహానగరంలో ఏటా వర్షాలు వస్తే నరకం చూడాల్సిందే. చిన్నపాటి వర్షం అయినా చిగురుటాకులా వణికిపోతుంది. అలాంటిది సాధారణం కన్నా రెండు వారాల ముందుగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు 107 ఏళ్ల నాటి రికార్డులను చెరిపివేస్తూ కురిపించిన కుండపోతతో దేశ ఆర్థిక రాజధాని అతలాకుతలమైంది. ఎంతటి మహానగరమైనా వరుణుడు కన్నెర్ర చేస్తే నడిసంద్రంలా మారుతున్న తీరు మన పాలకుల ముందుచూపు లేమికి నిదర్శనంగా నిలిచిపోతోంది. గతంలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విజయవాడ... ఇలా ఎన్నో ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. 2021లో ఇదే ముంబై నగరం భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. ఆకస్మికంగా భారీ వర్షాలు కురిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణుల కమిటీలు పలు సిఫార్సులు చేశాయి. కానీ, పాలకులు వాటిని అమలు చేయకుండా బుట్టదాఖలు చేయడం వల్లనే ఇటువంటి నష్టాలు తిరిగి సంభవిస్తున్న పరిస్థితి. ప్రధానంగా ఆక్రమణలు, డ్రైనేజీ వ్యవస్థ అల్లకల్లోలం చేస్తున్నాయి. ఆర్థిక నగరానికి ఆదాయం ఉన్నా దానిని బాగు చేసే ఆలోచనలో పాలకులు లేరు. ఎవరు అధికారంలో ఉన్న ముంబై అతలాకుతలం కావాల్సిందే. మౌలిక సదుపాయాల కల్పనపై శ్రద్ధ చూపకపోవడం నగరాలు, పట్టణాలు నీట మునకకు కారణమవుతున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజిలు తదితర మౌలిక వసతులు కల్పించి, నీటి ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకునేందుకు ఇప్పటి-కై-నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భుజంభుజం కలపాలి. ప్రకృతికి అనుకూలంగా ఉండే ప్రాజెక్టులను రూపొందించడం, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం, నూతన నగరాల నిర్మాణంలో, ఉన్న నగరాల విస్తరణలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం లాంటి చర్యలు అత్యావశ్యకం.ఈ ఏడాది 16 రోజులు ముందుగానే రావడం గత 75 ఏళ్లలో ఇదే తొలిసారి. మునిగిన రహదారులు, భూగర్భ మెట్రో లైన్లు, రైల్వే స్టేషన్లతో నగర జీవనం స్తంభించిపోయింది. రోడ్డు, రైలు, విమాన సర్వీసులకూ తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎల్లో అలర్ట్‌ను జారీచేయడం ద్వారా ఈ స్థాయి వర్షాలను అంచనా వేయడంలో భారత వాతావరణ శాఖ విఫలమైనట్టే! గతంలో వయనాడ్‌లో భారీ వర్షాలతో కొండచరియల బీభత్స సమయంలోనూ వాతావరణ శాఖ వైఫల్యం మనమెరిగిందే! ఇంతటి భారీ వర్షపాతానికి సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులు ప్రధాన కారణమని ఐఎండి చెబుతోంది. ధారాపాతంగా రాత్రంతా కురిసిన 200 మిల్లీమీటర్లకు మించిన వర్షపాతం ముంబైని ముంచెత్తింది. పొరుగున ఉన్న కొలాబాలో సోమవారం 295 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం 1918 నాటి రికార్డు 279.4 మిల్లీమీటర్లను తిరగరాసింది. దక్షిణ ముంబైలో 13 గంటల్లోనే 252 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ వర్షాలు ప్రభావం చూపాయి.

# ఆ పని చేస్తే కెనడాకు గోల్డెన్ డోమ్ ఫ్రీ..

## -డొనాల్డ్ ట్రంప్ ఆఫర్

**తెలంగాణవీణ అమెరికా**



భవిష్యత్తుల్లో తమ గగనతలంలోకి ఏ క్షిపణీ ప్రవేశించకుండా, ఏ అణ్వాయుధమూ సమీపించకుండా 'గోల్డెన్ డోమ్ అనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థ ను నిర్మించేందుకు అగ్రరాజ్యం అమెరికా సిద్ధమైంది. ఈ ప్రాజెక్టులో చేరేందుకు పొరుగు దేశమైన కెనడా కూడా ఆసక్తి కనబర్చింది. దాంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ విలీన డిమాండ్‌ను లేవనెత్తారు.కెనడా తమ దేశంలో 51వ రాష్ట్రంగా చేరితే గోల్డెన్ డోమ్‌ను ఉచితంగా పొందవచ్చని ఆఫర్ చేశారు. లేదంటే 61 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. అద్భుతమైన గోల్డెన్ డోమ్ వ్యవస్థలో కెనడా భాగం కావాలని తాను కోరుకుంటున్నానని, ఇదే విషయాన్ని ఆ దేశానికి చెప్పానని తెలిపారు. కానీ విడిగా ఉంటూ ఈ వ్యవస్థలో చేరాలంటే కెనడాకు 61 బిలియన్ డాలర్ల మేర ఖర్చవుతుందని చెప్పారు. అదే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరితే ఒక్క డాలర్ కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ట్రంప్ అన్నారు. ఈ ఆఫర్‌ను కెనడా పరిగణనలోకి తీసుకుంటుందని అనుకుంటున్నానని తన ట్రూత్ సోషల్‌లో ట్రంప్ రాసుకొచ్చారు. అయితే అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై కెనడా నుంచి ఇంకా స్పందన రాలేదు. ఇజ్రాయెల్ 'ఐరన్ డోమ్' తరహాలో అమెరికా కోసం 'గోల్డెన్ డోమ్' క్షిపణి రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ట్రంప్ ఇటీవల ప్రకటించారు. ఈ వ్యవస్థ నిర్మాణానికి 175 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.15 లక్షల కోట్లు) ఖర్చవుతుందని పేర్కొన్నారు. దీంతో అమెరికా ఇక అంతరిక్షంలోనూ ఆయుధాలను మోహరించనుందని తెలిపారు. 2029 చివరి నాటికి నూతన రక్షణ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. అమెరికా గోల్డెన్ డోమ్ ప్రకటన తర్వాత కెనడా ప్రధాని మార్క్ కార్నీ స్పందిస్తూ.. తాము కూడా ఈ వ్యవస్థలో చేరేందుకు సిద్ధమేనని అన్నారు. అందుకోసం అగ్రరాజ్యంతో ఉన్నతస్థాయి చర్చలు జరుపుతామని చెప్పారు. ఈ క్రమంలోనే ట్రంప్ తాజాగా పోస్ట్ పెట్టారు. కాగా అమెరికా అధ్యక్ష ఎన్నికల నాటి నుంచే ట్రంప్.. కెనడా 51వ రాష్ట్రంగా అమెరికాలో చేరాలని డిమాండ్ చేస్తున్నారు. దీన్ని కెనడా సర్కారు ఖండిస్తూ వస్తోంది. తమ దేశం అమ్మకానికి లేదంటూ గట్టిగా చెప్పింది. ఈ క్రమంలోనే అధికారంలోకి వచ్చిన తర్వాత కెనడాపై ట్రంప్ సుంకాలతో విరుచుకుపడ్డారు. ప్రతిగా కెనడా కూడా టారిఫ్‌లు విధించింది.

# ఇరాన్‌లో ముగ్గురు భారతీయులు అదృశ్యం.

## రూ.కోటి డిమాండ్ చేసిన కిడ్నాపర్లు




**తెలంగాణవీణ ఇరాన్**

ఇరాన్ లో ముగ్గురు భారతీయులు అదృశ్యమయ్యారు ఈ విషయాన్ని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ధ్రువీకరించింది. అదృశ్యమైన ముగ్గురి జాడ కోసం గాలింపు చేపడుతున్నట్లు పేర్కొంది.తప్పిపోయిన వారిని పంజాబ్ లోని సంగ్రూర్‌కు చెందిన హుషన్‌ప్రీత్ సింగ్, ఎస్‌బీఎస్ నగర్‌కు చెందిన జస్పాల్ సింగ్, హోషియాపూర్‌కు చెందిన అమృత్‌పాల్ సింగ్‌గా గుర్తించారు. మే 1న టెహ్రాన్ లో ల్యాండ్ అయిన కొద్దిసేపటికే వీరు అదృశ్యమైనట్లు ఎంబసీ తెలిపింది. ముగ్గురు యువకుల కుటుంబ సభ్యులతో టచ్‌లో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు పంజాబ్‌లోని ఓ ఏజెంట్ ముగ్గురు యువకులను దుబాయ్-ఇరాన్ మార్గం ద్వారా ఆస్ట్రేలియాకు పంపుతానని హామీ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇరాన్‌లో బస కల్పిస్తామని హామీ ఇచ్చి.. అక్కడ దిగగానే కిడ్నాప్ చేసినట్లు ఆరోపించారు. కిడ్నాపర్లు రూ.కోటి డిమాండ్ చేసినట్లు కూడా కుటుంబ సభ్యులు తెలిపారు. అంతేకాదు, యువకుల్ని తాళ్లతో కట్టేసి చేతుల నుంచి రక్తం కారుతున్న వీడియోని కూడా పంపినట్లు తెలిపారు. అడిగిన డబ్బు పంపకపోతే వారిని చంపేస్తామని కిడ్నాపర్లు బెదిరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మరోవైపు ఆ ముగ్గురిని విదేశాలకు పంపిన ఏజెంట్ హోషియాపూర్‌లో కనిపించకుండా పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వండి

## గవర్నరును కోరిన మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యేలు

**తెలంగాణవీణ ఇంఫాల్**



ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలో ఉన్న మణిపూర్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్రానికి చెందిన పది మంది ఎమ్మెల్యేలు బుధవారం గవర్నర్ అజరు కుమార్ భల్లాతో సమావేశమయ్యారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. గవర్నరును కలిసిన వారిలో ఎనిమిది మంది బీజేపీ ఎమ్మెల్యేలు, నేషనల్ పీపుల్స్ పార్టీకి చెందిన ఒకరు, ఓ స్వతంత్ర సభ్యుడు ఉన్నారు. తమకు 22 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నదని వారు గవర్నరుకు తెలిపారు. మణిపూర్ శాసనసభలో 60 మంది సభ్యులు ఉన్నారు. గవర్నరును కలిసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్యే తోక్‌చమ్ రాధేశ్యామ్ విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 44 మంది శాసనసభ్యులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. 'మా సంతకాలతో కూడిన పత్రాన్ని గవర్నరుకు అందజేశాం. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్డీఏ ఎమ్మెల్యేలు అందరూ సిద్ధంగా ఉన్నారు. మాకు ప్రజల మద్దతు కూడా కావాల్సి ఉంది. పత్రంపై 22 మంది సంతకాలు చేశారు. గవర్నరును కలవడానికి పది మంది ఎమ్మెల్యేలం వచ్చాము' అని స్వతంత్ర సభ్యుడు సపమ్ నిషికాంత్ సింగ్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ రాజీనామా కారణంగా మణిపూర్‌లో ఫిబ్రవరి 13వ తేదీ నుండి రాష్ట్రపతి పాలన అమలులో ఉంది. మణిపూర్ శాసనసభలో బీజేపీకి 37 స్థానాలు ఉన్నాయి. మెజారిటీకి అవసరమైన 31 స్థానాల కంటే ఆ పార్టీకి ఆరు స్థానాలు అదనంగానే ఉన్నాయి. బీజేపీ ఎమ్మెల్యేలలో 27 మంది మైతీలు కాగా ఆరుగురు కుకీలు. ముగ్గురు నాగాలు, ఒక ముస్లిం కూడా ఉన్నారు. ఐదుగురు సభ్యులున్న నేషనల్ ఫీపుల్స్ ఫ్రంట్ కూడా ఎన్డీఏలో భాగస్వామిగా ఉంది.

## సంపాదకీయం

# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి !

వ్యవసాయ రంగంలో కీలక మార్పులు వస్తున్నాయి. రైతులు కూడా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పుల ను గమనిస్తున్నారు. కొత్త తరహా సేద్యానికి అలవాటు పడుతున్నారు. కేవలం వరిపైనే ఆధారపడకుండా కూరగాయలు, పళ్లతోటల పెంపకం,పాడిపశువుల పెంపకంపైనా శ్రద్ద పెడుతున్నారు. ఈ క్రమంలో రైతులకు మరింత ఆసరా దక్కాలి. బ్యాంకులు కొర్రీలు లేకుండా రుణాలు ఇవ్వాలి. పంటలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు మారాలి. వారికి వ్యవసాయశాఖ పరంగా అన్ని సూచనలు, సలహాలు అందాలి. అన్నింటికిమించి బీమా సౌకర్యం అందించాలి. ఇలా చిన్నిచిన్న సాయాలుచేస్తే రైతాంగం మరింతగా కష్టపడి దేశ పురోభివృద్దిలో భాగస్వామ్యం కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం దిగుబడులు భారీగా పెరిగాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ముందునుంచి పంటల దిగుబడి పెరుగుతూ వస్తోంది. రైతులు చెమటోడ్చి పంటలు పండిస్తున్నా ఆర్థికంగా మాత్రం ఎదగడం లేదు. పంటలు బాగా పండాయనడానికి ధాన్యం రాశులే దీనికి నిదర్శనం. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్న దృశ్యాలు చూస్తుంటే ఎంతగా ధాన్యం దిగుబడి అయ్యిందో గమనించాలి. ఓ వైపు జోరుగా కొనుగోళ్లు జరుగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతులు ఆందోళనలకు దిగితున్నారు. ఉచిత విద్యుత్‌కు తోడుగా, అందుబాటులో నీరు ఉండడంతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి. తెలంగాణ కూడా ఇప్పుడు వ్యవసాయికంగా బాగా పురోగమించిందనే చెప్పాలి. మరోవైపు ధాన్యం దిగుబడిలో ఇప్పటికే అగ్రస్ధానం లో నిలిచిందని సిఎం రేవంత్ అన్నారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటల దిగుబడి పెరిగిందని మంత్రులు అంటున్నారు. వరిదిగుబడి, ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిం దని భారత ఆహార సంస్థ గతంలో చేసిన ప్రకటన తెలంగాణ వ్యవసాయరంగం పురోగమిస్తోందనడానికి సంకేతం. వ్యవసాయ రంగంలో విప్లవం సాధించిన ఘనత ఎలా ఉన్నా, ధాన్యాగారంగా మారడానికి అన్నదాతల కష్టాలను అభినందించాల్సిందే. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. గ్రామాల్లోనే కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనడం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పునకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉన్నది. కృష్ణా, గోదావరి, మూసీ నదీ జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. గిరాకీ ఉన్న పంటల్నే పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం.. నియంత్రిత వ్యవసాయం లక్ష్యం. వ్యవసాయానికి పెట్టుబడి సాయం మొదలు విత్తనాల్లో సబ్సిడీ, ఎరువుల్లో రాయితీ సమకూర్చుతున్న ప్రభుత్వం... రైతులు మూస విధానం వీడి మంచి ఆదాయం పొందేలా మేధోమధనం జరిపింది. ఈ మేరకు జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడించేలా ప్రణాళిక రూపొందిం చింది. ఒకే రకమైన పంటలసాగుతో ధరలు తగ్గి రైతులు నష్ట పోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలకు రైతులు కూడా మొగ్గుచూపు తున్నారు. ఇక అవసరమున్న పంటలను పండించాలన్న లక్ష్యంతో వ్యవసాయ రంగం బహుముఖంగా అభివృద్ధి చెందనుంది. కరోనా కాలం కష్ట సమయంలో ధాన్యాగారంగా,యావద్దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. ఈ విజయం వ్యవసాయరంగ పురోభివృద్దిలో సాధించిన మైలురాయిగా చూడాలి. అయితే ఉభయ రాష్ట్రాల్లో కరువులు, వలసలతో కొండంత కష్టాలతో కుమిలి పోయిన అన్నదాతల జీవితాలు మాత్రం గట్టెక్కడం లేదు. రైతుభరోసా పెట్టుబడి సాయంతో పాటు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరా అవుతున్నా అనేక కష్టాలను ఈదాల్సి వస్తోంది. అన్నింటికి మించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కక పోవడం, సకాలంలో కొనుగోళ్లు చేయకపోవడం వంటి సమస్యలు పరిష్కారం కావడం లేదు. యాసంగి దిగుబడిలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో వరి దిగుబడి సాధించి రైతులు రికార్డు సృష్టించారు. ఆ తరువాత పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనడంతో అన్నదాతలకు భరోసా దక్కింది. తెలంగాణ ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యం విలువ పదివేల కోట్ల రూపాయల పై మాటే అని తెలుస్తోంది. యాసంగిలో పండిన వరిధాన్యం సేకరణలో జాతీయస్థాయిలో తెలంగాణది కీలక భాగస్వామ్యమని ఎఫ్‌సిఐ పేర్కొన్నది. ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందించారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించినట్లు ప్రకటించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండని కూడా సూచించారు. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి..

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు



తెలంగాణవీణ శేరి లింగంపల్లి ప్రతినిధి )తెలుగుజాతి ఇలవేలుపు, మరణం లేని జననం,తెలుగుజాతి కీర్తి మకుటం, తెలుగునేల ముద్దుబిడ్డ, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ, మాజీ ముఖ్యమంత్రి వర్యులు , స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని 100 ఫీట్ రోడ్డు లో త్రివేణి సర్కిల్ లో పద్మ శ్రీ, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు,రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పూలమాల వేసి ఘన నివాళ్ళుర్పించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన మాహానుభావుడు , విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు గారు ,ఎన్టీఆర్ 102వ జయంతి ని పురస్కరించుకుని జయంతి వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో, విశ్వ విఖ్యాత నట సార్వాభౌమునిగా యావత్ ప్రపంచానికి ఆయన ఒక కళాప్రవీనుడిగా, కుల,మత బేధం లేకుండా అందరి అభివృద్ధి కోసం కృషి చేసిన సాక్షాత్ భగవత్ స్వరూపుడుగా అందరివాడు అయినటువంటి మన అన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీ.శే. నందమూరి తారకా రామారావు కి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియజేసారు .

రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు, పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం కైవసం చేసుకొని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నానుడి నిజం చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం గా ముందుకు వెళ్లారని బడుగు బలహీన వర్గాలకు, యువత కు రాజకీయ అవకశాలు కలిపించి కొత్త అధ్యాయం ఎన్టీఆర్ గారుసృష్టించారని , మరణం లేని జననం. తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ గారు అని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మహానుభావుడు అని ,పేదవాడు బ్రతకడానికి కనీస అవసరాలైన తిండి, గూడు, బట్ట అని నమ్మి వాటిని కల్పించి వారి జీవితాలలో వెలుగు నింపారని, అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందించిన పరిపాలన దక్షకుడు అని, పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేశారాని, ఆస్తి హక్కు కలిపించారని, మహిళలకు రిజర్వేషన్ ,మహిళ సాధికారికథకు విశేష కృషి చేసిన మహాను బావుడు ఎన్టీఆర్ గారు అని పి ఏ సి చైర్మన్ గాంధీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, శ్రేయాబిలాషులు,ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం లో హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ఐ శ్వేత




తెలంగాణవీణశేరి లింగంపల్లి ప్రతి నిధి కొండాపూర్ మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూం లోహంగర్ ఫ్రీ వరల్డ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్వేత మాట్లాడుతూ అంగర్ ఫ్రీవరల్డ్ అనేప్రాజెక్ట్ ప్రస్తుతం భారత్ జాంబియా దేశాల్లో ప్రతిరోజూ 70,000 వేల భోజనాలు పంపిణీ చేయబడుతున్నాయి, హంగర్ ఫ్రీ వరల్డ్'ప్రాజెక్ట్ నిర్వహణకు ఆధునిక సౌకర్యాలతో కూడిన అత్యాధునిక వంటలు నిర్వహించబడుతున్నాయి శిక్షణ పొందిన వంట నిపుణులు పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించే సిబ్బంది అంకితభావంతో పని చేస్తున్నారు విద్య సామాజిక సంక్షేమ పథకం క్రింద భారతదేశ వ్యాప్తంగా 716 మైక్రో లెర్నింగ్ సెంటర్స్ స్థాపించింది మలబార్ గ్రూప్ వీటి ద్వారా వీధి బాలలకు ప్రాథమిక విద్య పోషకాహారాన్ని అందిస్తోంది 32,000 వేల మందికి పైగా పిల్లలుఈ సెంటర్లలో చేరగా 9,000 మంది బాలలు అధికారికంగా నిర్వహించే పాఠశాలల్లో చేర్పించరు థానల్' అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ ప్రాజెక్ట్ నిర్వహించబడుతోంది అంతేకాకుండా 1,14,000 మంది బాలికలకు వారి విద్యాభ్యాసానికి మద్దతుగా స్కాలర్షిప్స్ మంజూరు చేయబడ్డాయి అలాగే గ్రాండ్ హోమ్స్ అనే కార్యక్రమాన్ని కూడా మలబార్ గ్రూపు ప్రారంభించింది నిరాశ్రయులైన మహిళలకు ఈ హోమ్స్ లో ఉచిత వసతి సంరక్షణ అందించడానికి షెల్టర్స్ నిర్మించారు ప్రస్తుతం బెంగళూరు కేరళ హైదరాబాద్ఈ హోమ్స్ ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు చెన్నై కోల్ కతా, ఢిల్లీ, ముంబై నగరాలకు సైతం ఈ కార్యక్రమాన్ని విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు

# భారత్ దాడితో పాక్ ఎయిర్‌బేస్ భూగర్భ కేంద్రం వద్ద భారీ గుంత..

## -ఉపగ్రహ చిత్రాలు




తెలంగాణవీణ
హల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా బదులు తీర్చుకున్న విషయం తెలిసిందే. 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడింది. భారత్ చేపట్టిన ఈ దాడులతో ఉక్కిరిబిక్కిరైన పాక్.. ప్రతిదాడులకు యత్నించింది. సైనిక స్థావరాలు, పౌర నివాసాలే లక్ష్యంగా చేసుకుంది. అయితే, పాక్ యత్నాలను మన త్రివిధ దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి. సరిహద్దులు దాటకుండానే పాకిస్థాన్ వైమానిక స్థావరాలు, రాడార్ కేంద్రాలపై బ్రహ్మోస్ క్షిపణులు, డ్రోన్లతో దాడిచేసి ధ్వంసం చేసింది.భారత్ చేసిన ఈ దాడిలో మురీద్ ఎయిర్ బేస్ కు తీవ్ర నష్టం వాటిల్లినట్టు తాజాగా వెల్లడైంది. ఆ వైమానిక స్థావరంపై భారత్ జరిపిన దాడుల తీవ్రతను హై-రిజల్యూషన్ శాటిలైట్ ఫోటోలు స్పష్టం చేస్తున్నాయి. పాక్ వాయుసేన భూగర్భ కేంద్రానికి కేవలం 30 మీటర్ల దూరంలో మూడు మీటర్ల వెడల్పుతో భారీ గుంత ఏర్పడినట్లు ఫోటోల్లో కనిపిస్తోంది. అంతేగాక, డ్రోన్ హ్యాంగర్ల పక్కన ఉన్న భవనం పైభాగంలోనూ నష్టం సంభవించింది. దాడికి ముందు ఏప్రిల్ 16 న శాటిలైట్ తీసిన ఫోటోల్లో మురీద్ ఎయిర్ బేస్‌లోని ఓ భవనం సాధారణంగా కనిపిస్తుండగా.. మే 10 దాడి తర్వాత ఆ భవనం పూర్తిగా దెబ్బతిన్నది. భవనం పైభాగం నుజ్జునుజ్జు కావడం, గోడలకు పగుళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ ఎయిర్ బేస్ నియంత్రణ రేఖకు 150 కిలోమీటర్ల దూరంలో చక్వాల్ జిల్లాలో ఉంది. ఈ ఎయిర్ బేస్ పాక్ ఆర్మీకి చాలా కీలకం. మరోవైపు నూర్ ఖాన్ వైమానిక స్థావరం కూడా తీవ్రంగా దెబ్బతిన్నట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. ఈ వైమానిక స్థావరం.. రావల్పిండి, ఇస్లామాబాద్ మధ్య వ్యూహాత్మకంగా ఉంది. ఏప్రిల్ 25న దాడికి ముందు అక్కడ సౌకర్యాలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. అయితే, ఆపరేషన్ సిందూర్ తర్వాత మే 10న తీసిన ఫోటోల్లో రెండు కమాండ్ అండ్ కంట్రోల్ ట్రైలర్ ట్రక్కులు ధ్వంసమైనట్టు చూపుతున్నాయి. మే 17 నాటి శాటిలైట్ ఫోటోల్లో పాక్ క్లీన్-అప్ ఆపరేషన్ మొదలుపెట్టినట్లు కనిపించింది. ఇక, 7,000 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న పాక్ సైనిక వసతి పూర్తిగా ధ్వంసమైందని, దీని మరమ్మతులు అసాధ్యమని ఇంటెల్ ల్యాబ్‌లోని జియో-ఇంటెలిజెన్స్ పరిశోధకుడు డేమియన్ సైమన్ తెలిపారు.

# కౌకూర్ వాంబే కాలనీలో

# విద్యుత్ పునరుద్ధరణ





-చారిత్రక మైలురాయి ..80 కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం...

-త్వరలో మరో 400 మీటర్లకు అనుమతి !

-కాలనీవాసుల హర్షం...

తెలంగాణవీణ,అల్వాల్

మల్కాజిగిరి నియోజకర్గంలోని కౌకూర్ వాంబే కాలనీలో దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. 80 కుటుంబాలకు పైగా విద్యుత్ సౌకర్యం పునరుద్ధరించబడటంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ చారిత్రక మైలురాయిని చేరుకోవడంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ చొరవ, స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ సహకారంతో పాటు స్థానిక సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుడిమెళ్ల మల్లికార్జున్ అవిశ్రాంత పోరాటం కీలక పాత్ర పోషించాయని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనేక సమస్యలతో సతమతమైన వాంబే కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మల్లికార్జున్ నిరంతరం కృషి చేస్తూ, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన పట్టుదల, నిస్వార్థ సేవ ఫలితంగానే ఈరోజు 80 కుటుంబాలకు విద్యుత్ సరఫరా తిరిగి ప్రారంభమైందని కాలనీవాసులు చెబుతున్నారు. ఇది కాలనీవాసుల దశాబ్దాల కలను నిజం చేసిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మైనంపల్లి హనుమంత్ రావు. రాజ్ జితేంద్రనాథ్, తుడిమెళ్ల మల్లికార్జున్ లకు కృతజ్ఞతలు తెలిపారు. వాంబే కాలనీలో ఇకపై మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఆదివారం వాంబే కాలనీలోని 80కి పైగా కుటుంబాలు విద్యుత్ కనెక్షన్లు తిరిగి పొందడం వారి జీవితంలో మరపురాని ఆనందాన్ని పొందారు. అంతెకాకుండా త్వరలోనే మరో 400కి పైగా విద్యుత్ మీటర్లను అందించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో పాటు, కాలనీ నివాసితులకు అధికారిక చట్టబద్ధమైన స్థలాల కేటాయింపులు కూడా జరగనుంది . మైనంపల్లి అంకితభావానికి కృతజ్ఞతాపూర్వకంగా కాలనీ నివాసితులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్, వేణు గౌడ్ , చందు, శివ, సిద్దయ్య, నాగేశ్వరరావుతో పాటు ప్రముఖులు హాజరై కాలనీ ప్రతినిధులతో కలిసి నిలిచారు. ఇక్కడి కాలనీల్లోని సమస్య పరిష్కారంలో మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేకచోరవ తీసుకోవటంతో కాలనీవాసులు దన్యవాదాలు తెలిపారు.

## పోలీసుల త్యాగానికి అక్షర నీరాజనం....

"నాలుగో సింహం" కవితా సంకలనం ఆవిష్కరణ...



తెలంగాణవీణ,హైదరాబాద్

పోలీసుల అద్భుతమైన సేవలు, వారి త్యాగాలు, నిస్వార్థ పోరాటాలను అక్షరబద్ధం చేస్తూ డాక్టర్. దూత రామకోటేశ్వర రావు సంపాదకత్వంలో వెలువడిన "నాలుగో సింహం" కవితా సంకలనాన్ని బుధవారం హైదరాబాద్‌లో ఆవిష్కృతమైంది. ఈ ప్రాణ రక్షక కవన సంకలనాన్ని పోలీసు ఉన్నతాధికారులు, కవుల సమక్షంలో ఆవిష్కరించడం పోలీసు వ్యవస్థ పట్ల సమాజానికి ఉన్న గౌరవాన్ని చాటింది. కమిషనరేట్ కార్యాలయం, హైదర్ గూడాలోని కార్యాలయంలో ఆర్థిక నేరాల విభాగం అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కె.ఎం. కిరణ్ కుమార్ ఈ ప్రత్యేక సంకలనాన్ని ఆవిష్కరించి తోటి పోలీసు అధికారులకు ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ, పోలీసు సేవలు నిరుపమానమైనవి అని కొనియాడారు. యాభై నాలుగు మంది ప్రముఖ కవులు పోలీసుల కృషిని కీర్తిస్తూ రాసిన అద్భుతమైన కవితలను ఒక సంకలనంగా తీసుకురావడం గర్వించదగిన, అభినందించదగిన విషయమని ప్రశంసించారు. "ఇలాంటి మంచి ప్రయత్నాలు పోలీసు వ్యవస్థను, ప్రజలకు మరింత చేరువ చేస్తాయి. పోలీసుల సేవలకు ప్రజల ఆదరణ, గౌరవం మరింత పెరుగుతాయి" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అపురూప సంకలనం వెలుగు చూడడానికి విశేష కృషి చేసిన డాక్టర్ దూత రామకోటేశ్వర రావు, జె.వి. కుమార్ చేపూరి, ఈ కవితలను రచించిన కవులందరినీ కిరణ్ కుమార్ అభినందించారు. తన చేతుల మీదుగా ఈ సంకలనాన్ని ఆవిష్కరించడం తనకేంతో ఆనందాన్ని కలిగించిందనని హర్షం వ్యక్తం చేశారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తెలంగాణ వీణ,మేడ్చల్:



అనారోగ్యం కారణంగా చెట్టుకు ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో బుధవారం చోటు చేసుకుంది. శామీర్ పేట్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .... శామీర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామానికి చెందిన కొండి మల్లేశ్ (57) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలంగా మల్లేష్ అనారోగ్యం కారణంగా భాద పడుతున్నాడు. అలియాబాద్ శివారు ప్రాంతంలోని చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు శామీర్ పేట్ పోలీసులు తెలిపారు.

# కుక్కల దాడిలో గొర్రెల మృత్యువాత

-జీవనోపాధి కోల్పోయిన డాక్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరాములు అందెల

-డాక్య నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అందెల

-ఫోన్లో జిహెచ్ఎంసి అధికారుల పైన ఫైర్





తెలంగాణవీణ,ఎల్బీనగర్...

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని డిజి తాండలో రైతు డాక్య నాయక్ కీ చెందిన 36 గొర్రెలు వీధి కుక్కల దాడిలో మృత్యువాత పడటం, 20పైగా గాయలపాలు కావడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు డిజి తాండకి వెళ్లి డాక్య నాయక్ జరిగిన సంఘటనని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అందెలా మాట్లాడుతూ రైతుకీ చెందిన గొర్రెలు పిచ్చి కుక్కల దాడిలో మృత్యువాత పడటం చాలా భాధాకరమైన సంఘటన అని అన్నారు. డాక్య నాయక్ కుటుంబం ఆత్మస్థైరం కోల్పోకుండా దైర్యం గా ఉండాలని కోరారు. ఈ విషయాన్నీ స్థానిక తహసీల్దార్ ఫోన్లో మాట్లాడుతూ డాక్య నాయక్ కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడదని వారి ప్రధాన జీవనదారం పైన దాడి జరిగిందని ప్రభుత్వం తరుపున అధికారులను పంపించి నివేదిక తెప్పించుకొని ఆ కుటుంబానికి ఆర్థికంగా 5 లక్షల ఎక్స్‌గ్రేషియా వచ్చేవిధంగా కృషి చేయాలని కోరడం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫోన్ లో మాట్లాడుతూ GHMC నుండి వీధి కుక్కలను తీసుకువచ్చి గ్రామ శివారులలో వదులుతుంటే మీ సిబ్బంది మీరు నిద్రపోతున్నారా అని ప్రశ్నించడం జరిగింది. ఈరోజు కుక్కల దాడి లో గొర్రెలు రేపటి నాడు చిన్న పిల్లపైన దాడి జరిగితే పరిస్థితి ఏంటని నిలదీయడం జరిగింది.వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది తో వీధి కుక్కలను గ్రామంలో లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం శ్రీరాములు డాక్య నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు యాదిష్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రవణ్, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీరాములు యాదవ్, రఘువీర్, బిజెపి సీనియర్ నాయకులు ముత్యం, హనుమంతు నాయక్, పంతు నాయక్, హరిలాల్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రసాధనలో జర్నలిస్టు ఫోరం పాత్ర చారిత్రాత్మకం.

టీజేఎఫ్ 25 వసంతాల రాజతోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



తెలంగాణ వీణ,కాప్రా:

తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 31 న హైదరాబాద్ లోని జల విహార్ లో నిర్వహిస్తున్న 25 వసంతాల రజతోత్సవాల సంబురాల పోస్టర్లను, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (TUWJ)143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీది బాలరాజ్ గౌడ్ కాప్రా సర్కిల్ అధ్యక్షుడు గుండ్ల గోపాల్ గౌడ్, ఆధ్వర్యంలోఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నాయకత్వంలో రజతోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దొమ్మాటి కిరణ్ కుమార్, సత్యనారాయణ గౌడ్,రాజేష్ గౌడ్, రాము శ్రీకాంత్ నరేష్ కృష్ణ శ్రీను సురేష్ నాగేంద్రబాబు మాజీ కృష్ణంరాజు హరిబాబు. తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల కోర్టు ఆవరణలో ఆటోని దొంగిలిచిన వ్యక్తిని అరెస్ట్ చేసి జైలుకు పంపిన జగిత్యాల టౌన్ పోలీస్లు

-జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్. వేణుగోపాల్

-పట్టణంలోని గాంధీనగర్లో పోలీస్ సిబ్బంది తో కలిసి పట్టుకున్న ఎస్ఐ గీత

-దొంగిలిచిన వ్యక్తిని ఒకే రోజులో పట్టుకోవడంతో జగిత్యాల టౌన్ ప్రజలు సంతోషాన్ని వ్యక్త పరిచారు




తెలంగాణవీణ,జగిత్యాల జిల్లా...

జగిత్యాల పట్టణంలో గల కోర్టు ఆవరణలో 2025 మే 26 తేదీన నిర్మల్ జిల్లాకు చెందిన మగ్గిడి కృష్ణ రిజిస్ట్రేషన్ నెంబర్ AP-01 -TA-0114 ఆటోను నిజామాబాద్ టౌన్ కు చెందిన జీలకర్ర ప్రసాద్ అనే వ్యక్తి దొంగలించగా Cr.no. 340/2025 u /sec 303(2) బిఎన్ఎస్ జగిత్యాల పట్టణం పిఎస్ లో నమోదు చేశారు. దొంగలించిన వ్యక్తి జీలకర్ర ప్రసాద్ ను 2025 మే 27 వ తేదీన సాయంత్రం సమయంలో జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్లో ఎస్ఐ గీత తన సిబ్బంది తో కలిసి వాహన తనిఖీ చేస్తుండగా అట్టి ఆటో ని దొంగతనం చేసిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ AP-01- TA-0114 తో వస్తుండగా పట్టుకొని విచారించి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి జైలుకు పంపనైనది అని జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్. వేణుగోపాల్ తెలియజేశారు.

## గోహత్యను అరికట్టాలి.

**బజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షులు నాగ రాజు**





**తెలంగాణ వీణ/ చేగుంట**

గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని బజరంగ్ దల్ మెదక్ జిల్లా అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో గోమాతలని కాపాడాలని, చెక్ పోస్ట్ లు కట్టుదిట్టాం చేయాలని మెదక్ జిల్లా చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ కు, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి,కివినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ,బక్రీద్ సందర్భంగా గోవద చట్టం పకడ్బందీగా అమలు చేయాలని ఆయన కోరారు , ఆయన వెంట రాష్ట్ర ఓబిసి సెల్ మెంబర్ కర్ణం గణేష్ రవికుమార్,దుబ్బాక అసెంబ్లీ కో-కన్వీనర్ గోవింద్, విశ్వహిందూ ఖండ ప్రముఖ సోమా సురేష్, మాజీ మండల అధ్యక్షులు భూపాల్, సోషల్ మీడియా ఇంచార్జ్ నాగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు సాయిబాబా, హరిశంకర్,తదితరులు పాల్గొన్నారు

## కల్తీ కల్లును అరికట్టాలి

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 28 :**

కల్తీ కల్లును అరికట్టాలని మేడ్చల్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారికి తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్‌కు చెందిన రామ్మోహన్ బుధవారం ఫిర్యాదు చేశారు. దేవరయాంజాల్‌తో పాటు మేడ్చల్, బండమాదారం, నాగులూరు తదితర ప్రాంతాల్లో కూలీలు, పేద ప్రజలు, కార్మికులు పని చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. వారు పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన కల్లు దుకాణాల్లో కల్లు తాగుతున్నారని తెలిపారు. అయితే కల్లు దుకాణాదారులు కృత్రిమంగా తయారు చేసిన కల్లులో ప్రమాదకరమైన అల్ఫాజోలం, డైజోఫాం లాంటి రసాయనాలు కలుపుతున్నారని తెలిపారు. దీంతో వారి ఆరోగ్యాలు పాడవడమే కాకుండా కుటుంబంలో తాగిన తర్వాత గొడవలు జరుగుతున్నాయన్నారు. ఆర్థికంగా మరింత చితికిపోతున్నారని తెలిపారు. పేద ప్రజలకు హానికారకంగా మారిన కల్తీ కల్లును అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

## చర్లపల్లిలో ఘనంగా ఎన్ టీ ఆర్ 102వ జయంతి వేడుకలు



**తెలంగాణవీణ,కాప్రా...**

పేదల,బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం అని చర్లపల్లి కంటెస్టెంట్ కార్పొరేటర్ టిడిపి ఫౌండర్ సభ్యులు రుద్రగోని రామచందర్ గౌడ్ అన్నారు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో రాగీరు సత్యనారాయణ గౌడ్ కె ప్రేమ గౌడ్ రాగీరి నాదం కేకే రావు సత్యం యాదవ్ ఉతిష్ణ నందన్ గౌడ్ బాలకృష్ణ గౌడ్ సురేష్ గుప్తా బీరప్ప కే కుమార్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు...



**తెలంగాణ వీణ/తార్నాక:**

నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో పిసికింద్రాబాద్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు కాత విజయ్ కుమార్,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నాలుబందు శ్రీనివాస్,, టి టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సంధ్య పోగు రాజశేఖర్ , విక్రమ్ , రామారావు , పాల్గొన్నారు.

# రైతు సంక్షేమంలో రాజీ లేదు

**-రైతు బంధును మరిపిస్తున్న వరి బోనస్**
**-ఉద్యోగ మేళతో నిరుద్యోగలలో అనందం**
**-పచ్చిరొట్ట విత్తనాలు పంపిణి చేసిన వైరా ఎమ్మెల్యే**



**తెలంగాణవీణ,కారేపల్లి...**

రైతు సంక్షేమం విషయంలో తెలంగాణ ప్రభుత్వం రాజీ లేకుండా పని చేస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లి సోసైటీ కార్యాలయంలో పచ్చిరొట్టవిత్తనాల పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్బంగా సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు ఆధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పండిరచిన వరి ధాన్యానికి ఇస్తున్న బోనస్, రైతుభరోసా పెట్టుబడి పథకాన్ని మరిపిస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో కారేపల్లి మండలంలో 289 మంది రైతులకు రూ.73.60 లక్షల వరి బోనస్ రూ.500 వారి ఖాతాలలో జమ చేయటం జరిగింద న్నారు. రభీ సీజన్‌లో సైతం బోనస్ జమ కార్యక్రమం నడుస్తుందన్నారు. మండలంలో 5249 మంది రైతులకు రూ.46.19 కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. రైతు భరోసా క్రింద ఇప్పచి వరకు 1500 మంది రైతులకు గాను రూ. 12.78 కోట్లు జమ అయ్యాయని తెలిపారు. రాష్ట్రం ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్న రైతు సంక్షేమ విషయంలో రాజీ లేకుండా పని చేస్తుందన్నారు. వైరాలో నిర్వహించిన ఉద్యోగ మేళతో నిరుద్యోగుల కండ్లలో అనందం తనకు సంతృప్తినిచ్చిందన్నారు. ఉద్యోగ మేళాకు 12వేల మంది హాజరుకాగా 4050 మందికి రూ.15 వేల నుండి రూ.60 వేల జీతభత్యాలు గల ఉద్యోగాలు ఇప్పించటం జరిగిందన్నారు. ఏడాదిన్నర పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు ఇవ్వటమే లక్ష్యంగా పని చేసినట్లు తెలిపారు. పథకాలు రాని వారు నిరుత్సహ పడాల్సి అవసరం లేదని వారికి కూడా పథకాలు ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రసాయన ఎరువుల వాడకంతో వాతావరణ పరంగానే కాక మానవ ఆరోగ్యపరంగా ఎన్నో అనార్ధాలు ఉన్నాయన్నారు. రసాయన ఎరువు వాడకం తగ్గించి దానికి సమానమైన జీవరాసాయన ఎరువులను ఉత్పత్తి చేసే జిలుగు, జనుము, పెసర వంటి పచ్చిరొట్ట ను సాగు చేయాలన్నారు. పచ్చి రొట్ట ఎరువును ప్రోత్సహించటానికి 50శాతం సబ్సిడీతో విత్తనాలు అందించటం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, ఎంపీడీవో జీ.సురేందర్, డీప్యూటీ తహసీల్ధార్ వెంకటేశ్వర్లు, ఏవో బీ.అశోక్‌కుమార్, సోసైటీ డ్కెరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, కొత్తురి రామారావు, మర్సకట్ల రోషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యాపార గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ అమలు

**-డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**
**-లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ**
**-జూన్ 2 న యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ**

**తెలంగాణవీణ,హైదరాబాద్...**

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు.

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ...**

గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...**

రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు.

**ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ..**

6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు.

# మన ఊరి పిల్లలని మన ఊరి ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం.

**తల్లిదండ్రులకు టీఎస్ యుటిఎఫ్ విజ్ఞప్తి.**

**తెలంగాణవీణ,కొనిజర్ల...**

మన గ్రామంలోని బడి ఈడు పిల్లలని మన ఊరి ప్రభుత్వ బడిలో చేర్పించి ప్రభుత్వ బడిని కాపాడుకుందాం అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు కొనిజర్ల మండలంలోని కొనిజర్ల తనికెళ్ళ పల్లిపాడు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రచార జాతను రిటైర్డ్ ఉపాధ్యాయులు యాస సత్యనారాయణ తనికెళ్ల సెంటర్లో ప్రారంభించడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి పారు పల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాలో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని, ఉచితంగా పుస్తకాలు నోటు పుస్తకాలు రుచికరమైన మధ్యాహ్న భోజనం అన్ని రకాల సౌకర్యాలు ఆట స్థలాలు విశాలమైన తరగతి గదులు మంచి లైబ్రరీ, ఐఎఫ్పి లతో డిజిటల్ విద్యాబోధన గురించి వాతావరణంలో ఒత్తిడి లేని చదువుతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు.



రమేష్ పాఠశాలలో వేలాదిమంది పిల్లల్లో కొద్దిమంది మాత్రమే చూపించి వాళ్ళ దగ్గర నాణ్యమైన విద్య అవుతుందని ఒక అబద్ధ ప్రచారం చేస్తూ తల్లిదండ్రుల వద్ద నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ వారి మీద ఆర్థిక భారాన్ని వేస్తున్నారు. దీనివల్ల కుటుంబాలు ఆర్థికంగా చిన్న భిన్నామవుతున్నాయని అన్నారు. కావున తల్లిదండ్రులు ఆలోచించవలసిందిగా కోరుతున్నాము అని అన్నారు. నీ జాతలో జిల్లా కార్యదర్శి డి నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు డి శ్రీనివాస్, కొనిజర్ల మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వీరస్వామి ఎం ప్రసాద్ రావు, మండల కమిటీ సభ్యులు షేక్ ఖాదర్ శాంతయ్య విద్యాసాగర్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# మోటరోలా నుంచి కొత్త ఫోల్డబుల్ ఫోన్.. ధర ఎంతంటే..!

## బిజినెస్

### ఎల్ఐసీ లాభం 19,013 కోట్లు

**క్యూ4లో 38 శాతం పెరిగిన ప్రాఫిట్**





**తెలంగాణవీణ, బిజినెస్**

దేశీయ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) అంచనాలకుమించి రాణించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను సంస్థ రూ.19,013 కోట్ల నికర లాభాన్ని గడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.13,763 కోట్లతో పోలిస్తే 38 శాతం వృద్ధిని కనబరిచినట్టు పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2,50,923 కోట్ల నుంచి రూ.2,41,625 కోట్లకు తగ్గింది. దీంట్లో తొలి-ఏడాది ప్రీమియం వసూళ్లు రూ.13,810 కోట్ల నుంచి రూ.11,069 కోట్లకు తగ్గినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది.అలాగే రెన్యూవబుల్ ప్రీమియం వసూళ్లు రూ.77,368 కోట్ల నుంచి రూ.79,138 కోట్లకు పెరిగాయి. మరోవైపు, గడిచిన ఆర్థిక సంవత్సరం మొత్తానికి రూ.8,84,148 కోట్ల ఆదాయంపై రూ.48,151 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా మంగళవారం సమావేశమైన కంపెనీ బోర్డు..ప్రతి షేరుకు రూ.12 తుది డివిడెండ్‌ను అందిస్తున్నట్టు ప్రకటించింది. అలాగే పాలసీహోల్డర్లకు రూ.56,190 కోట్ల బోనస్ చెల్లింపులు జరపనున్నట్టు పేర్కొంది. ఈ సందర్భంగా ఎల్ఐసీ ఎండీ, సీఈవో సిద్దార్థ మొహంతీ మాట్లాడుతూ.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సవాళ్లు ఉన్నప్పటికీ వృద్ధిని నమోదు చేసుకున్నట్టు, తొలి ఆరు నెలల్లో ఆశాజనక పనితీరు కనబరిచినట్టు చెప్పారు. పలు ఉత్పత్తులను మళ్లీ విడుదల చేయడం కలిసొచ్చిందన్నారు. హెల్త్‌కేర్ రంగంలోకి అడుగపెట్టడంలో భాగంగా వాటా కొనుగోలుపై ఆయన స్పందిస్తూ..ప్రస్తుతం ఇది చర్చల దశలో ఉన్నదని, వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో బోర్డు నిర్ణయం తీసుకుంటుందన్నారు.

**తెలంగాణవీణ, బిజినెస్**

ప్రముఖ మొబైల్ ఫోన్ల తయారీ సంస్థ అయిన మోటోరొలా మరో కొత్త ఫోల్డబుల్ ఫోన్‌ను దేశీయ మార్కెట్లోకి తీసుకొచ్చింది. 'మోటరోలా రేజర్ 60 ' పేరిట ఈ ఫోన్‌ను లాంచ్ చేసింది. ఈ ఫోన్‌ను రూ.50 వేలలోపు బడ్జెట్‌లో తీసుకొచ్చింది. ఈ ఫోన్ ప్రత్యేకతల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.దీనిలో 6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీం pOLED ఎల్‌టీపీఓ డిస్‌ప్లేతో ఉంటుంది. 120 Hz రిఫ్రెష్ రేటు, 3,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. ఔటర్ డిస్‌ప్లే 3.63 అంగుళాల pOLED డిస్‌ప్లే ఇచ్చారు. 90 Hz రిఫ్రెష్ రేటు, 1700 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ సిరామిక్



ప్రొటెక్షన్‌తో తీసుకొచ్చారు. మీడియాటెక్ డైమెన్సిటీ 7400 X ప్రాసెసర్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 15 ఆధారిత హల్లో యూఐతో పనిచేస్తుంది. కెమెరా ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులో 50 ఎంపీ మెయిన్ కెమెరా, 13 ఎంపీ అల్ట్రా వైడ్ షూటర్‌తో లభిస్తోంది. సెల్ఫీ కోసం ముందువైపు 32 ఎంపీ కెమెరా ఇచ్చారు. IP 48 రేటింగ్, ఏఐ ఇమేజింగ్ టూల్స్‌తో దీన్ని తీసుకొచ్చారు. 4,700 mAh బ్యాటరీతో తీసుకొచ్చిన మొబైల్ 30 W టర్బో ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. బ్లూటూత్ 5.4, యూఎస్‌బీ టైప్-సీ పోర్ట్ వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. కేవలం ఒక్క వేరియంట్‌లో మాత్రమే ఈ ఫోల్డబుల్ ఫోన్ లభించనుంది. 8జీబీ ం256జీబీ ర్యామ్, రోమ్‌తో ఈ ఫోన్ వస్తోంది. ఈ వేరియంట్ ధర రూ.49,999గా కంపెనీ నిర్ణయించింది. జూన్ 4 నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయి. కంపెనీ అధికారిక వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్‌తోపాటు ఇతర రిటైల్ దుకాణాల్లో కూడా ఈ ఫోన్‌ను కొనుగోలు చేయొచ్చు.

## గుడ్ న్యూస్..వరుసగా రెండోరోజు తగ్గిన బంగారం ధరలు..

**తెలంగాణవీణ, బిజినెస్**

దేశంలో పెళ్లిళ్ల సీజన్ వేళ పసిడి ప్రియులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. బంగారం ధరలు వరుసగా రెండో రోజు తగ్గుముఖం పట్టాయి. నిన్న పెరిగిన వెండి ధరలు కూడా ఈరోజు తగ్గాయి. (మే 28న) మీరు బంగారం లేదా వెండి కొనుగోలు చేసేందుకు మార్కెట్‌కు వెళితే మాత్రం ముందుగా తాజా ధరలను తెలుసుకుని వెళ్లండి. ఈ క్రమంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం (మే 28న) ఉదయం 6.40 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ రేటు రూ.160 తగ్గిపోయి రూ.97,470కి చేరుకుంది. 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.160 పడిపోయి రూ. 89,340కి చేరింది. ఇదే సమయంలో ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ ధర రూ.160 తగ్గి రూ.97,620కి చేరగా, 22 క్యారెట్ గోల్డ్ ధర 10 గ్రాములకు రూ.89,490గా ఉంది. వెండి ధరల్లో మార్పు ఇక



వెండి ధరల విషయానికి వస్తే ఇవి కూడా స్వల్పంగా తగ్గాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఢిల్లీలో కేజీ వెండి ధర 200 రూపాయలు తగ్గిపోయి రూ.99,900కు చేరుకుంది. ముంబై, బెంగళూరు, పూణే, లక్నో, పాట్నా, సూరత్, అయోధ్య ప్రాంతాల్లో కూడా ఇదే ధరలు ఉన్నాయి. మరోవైపు హైదరాబాద్, తిరుపతి, వరంగల్, విజయవాడలో కూడా కేజీ వెండి రేటు 200 రూపాయలు పడిపోయి రూ.110,900కి చేరింది. కానీ చెన్నై, మధురై, పాండిచ్చేరి, త్రివేండ్రం ప్రాంతాల్లో మాత్రం వెండి ధరలు రూ.100 పెరిగి రూ.111,200 స్థాయికి చేరుకున్నాయి.బంగారం స్వచ్ఛమైనదా కాదా అని ఎలా తెలుసుకుంటారు బంగారం స్వచ్ఛతను తెలుసుకోవడానికి భారతదేశంలో ISO (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) హాల్‌మార్క్ గుర్తులను ఉపయోగిస్తారు. దీని ప్రకారం 24 క్యారెట్ బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ బంగారంలో 91% బంగారం, మిగిలిన 9% రాగి, వెండి, జింక్ వంటి లోహాలు కలుస్తాయి.

బంగారంపై హాల్‌మార్క్ గుర్తులు దాని స్వచ్ఛతను తెలియజేస్తాయి.

-24 క్యారెట్: 999
-23 క్యారెట్: 958
-22 క్యారెట్: 916
-21 క్యారెట్: 875
-18 క్యారెట్: 750

## పంత్ పల్టీ సెలబ్రేషన్స్ వెనుక ఇంత అర్థం ఉందా?

**అదేంటో తెలిస్తే ఎవరైనా వావ్ అనాల్సిందే..**

**తెలంగాణవీణ, క్రీడలు :**

ఐపీఎల్ 2025లో లీగ్ దశ ముగిసింది. మంగళవారం లక్నో సూపర్ జెయింగ్స్, ఆర్సీబీ మధ్య జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో ఆర్సీబీ ఘన విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ చూసి రిషభ్ పంత్ ఫ్యాన్స్ పండగ చేసుకోని ఉంటారు. అదేంటి ఎల్ఎస్‌జీ ఓడిపోయిందిగా వాళ్లెందుకు హ్యాపీగా ఉంటారని అనుకోవచ్చు. అయితే.. ఈ ఓటమితో ఎల్ఎస్‌జీకి వచ్చేదేమీ లేదు పోయేదేమీ లేదు. ఇది వాళ్లకు ఒక నామమాత్రపు మ్యాచే. వాళ్లు ఈ మ్యాచ్ కంటే ముందే ప్లే ఆఫ్స్‌కు దూరం అయ్యారు. సో.. ఆర్సీబీతో మ్యాచ్ వాళ్లకు అంత ఇంపార్టెంట్ కాదు. కానీ, ఈ మ్యాచ్‌లో రిషభ్ పంత్ తన విశ్వరూపం చూపించాడు. ఈ సీజన్‌లో కేవలం ఒకే ఒక హాఫ్ సెంచరీ చేసి.. మిగతా అన్ని మ్యాచ్‌ల్లో విఫలం అయ్యాడు పంత్. దీంతో అతనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. 27 కోట్ల భారీ ధర పలికిన పంత్ ఆ రేంజ్‌లో ఆడట్లేదని అంతా తిట్టిపోశారు.కానీ, ఎట్టకేలకు పంత్ అంటే ఏంటో ఓ సారి అలా చూపించి వెళ్లాడు. ఏకంగా సెంచరీతో కదం తొక్కాడు. 61 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్సులతో 118 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. పంత్ ఆడిన ఇన్నింగ్స్ చూసి.. కేవలం పంత్ అభిమానులే కాదు టీమిండియా ఫ్యాన్స్ కూడా ఫుల్ హ్యాపీ.



ఎందుకంటే.. ఐపీఎల్ తర్వాత పంత్ ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్నాడు. ఐదు టెస్టుల సిరీస్ కంటే ముందు పంత్ ఫామ్‌లోకి రావడంతో అంత హ్యాపీ. అయితే సెంచరీ చేసిన తర్వాత పంత్ చేసుకున్న పల్టీ సెలబ్రేషన్స్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది క్రికెట్ టౌన్‌గా మారింది. గతంలో ఎప్పుడూ కూడా పంత్ ఇలాంటి సెలబ్రేషన్ చేసుకోలేదు. కానీ, ఈ సారి చాలా స్పెషల్‌గా కనిపించాడు. సెంచరీ పూర్తి చేసి.. హెల్మెట్, గ్లౌజులు తీసేసి.. పల్టీ కొట్టి తన సంతోషం వ్యక్తం చేసుకున్నాడు. ఈ సెంచరీతో పెద్ద బండను నెత్తిపై నుంచి దించేసినట్లు ఉండి ఉంటుంది పంత్‌కు.

అయితే.. ఈ స్పెషల్ సెలబ్రేషన్‌కు అంతకంటే స్పెషల్ అర్థం ఉన్నట్లు తెలుస్తుంది. అదేంటంటే.. కొన్నేళ్ల క్రితం పంత్ ఒక పెద్ద రోడ్డు ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన విషయం తెలిసిందే, అప్పటి నుంచి పంత్ గతంలో ఆడినట్లు ఆడటం లేదు, తాజాగా ఈ సీజన్లో ఎన్నో అంచనాల మధ్య ఎల్ఎస్‌జీ కెప్టెన్సీ పగ్గాలు అందుకొని విఫలం అయ్యాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలిక ఆటగాడు.. ఇలాగేనా ఆడేది అంటూ విమర్శలు మూటగట్టుకున్నాడు. ఈ విమర్శలకు పంత్ నోటితో కాకుండా తన బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాడు. అందుకే పల్టీ కొట్టి.. కొన్ని సార్లు జీవితం, అంచనాలు తలకిందులైనా కూడా.. నేను లేచి మళ్లీ అంతే స్ట్రాంగ్‌గా నిల్చుంటాను అని పంత్ తన పల్టీ సెలబ్రేషన్స్‌తో చెప్పకనే చెప్పాడని క్రికెట్ ఫ్యాన్స్ అంటున్నారు. ఆటలో ఎత్తు పల్లాలు కామన్.. ఇదే పంత్ సింబాలిక్‌గా చెప్పాడంతే. మ్యాచ్ తర్వాత పంత్ ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ.. "ఆటుపోట్లతో కూడిన సీజన్. ఎంతో నేర్చుకొని ఇంటికి వెళ్తున్నాం. ఎల్ఎస్‌జీ ఫ్యామిలీ అందించిన సపోర్ట్, ప్రేమకు ధన్యవాదాలు. త్వరలో కలుద్దాం." అంటూ పేర్కొన్నాడు.

## కిస్సులిచ్చుకున్న కోహ్లీ, అనుష్కా.. వీడియో వైరల్

**తెలంగాణవీణ, క్రీడలు :**

ఆర్సీబీ మంగళవారం ఓ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఐపీఎల్ (IPL 2025) ఆఖరి లీగ్‌లో లక్నోపై భారీ టార్గెట్‌ను ఛేజ్ చేసింది. ఇక ఆ అపురూప క్షణాలను ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఫుల్ ఎంజాయ్ చేశాడు. జితేశ్ విక్టరీ షాట్ కొట్టగానే.. డగౌట్‌లో ఉన్న కోహ్లీ కసి తీరా చిందేశాడు. ఆ తర్వాత ప్లేయర్లను కలుకున్న అతను ఆ సందర్భాన్ని కూడా తెగ ఎంజాయ్ చేశాడు.ల్లింగ్ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో ఆర్సీబీ విజయం సాధించింది. అయితే మ్యాచ్ ముగిశాక.. గ్రౌండ్‌లో ఉన్న కోహ్లీ, ప్రేక్షకుల గ్యాలరీలో ఉన్న అనుష్కా .. ఒకరికి ఒకరు గాలిలో కిస్సులు ఇచ్చారు. అనుష్కా వైపు చూస్తూ చేయితో కిస్ ఇచ్చాడు కోహ్లీ. ఇక




స్టాండ్స్‌లో ఉన్న అనుష్కా కూడా ఆ సంతోషాన్ని ఆపుకోలేక గాలిలో రిటర్న్ కిస్ ఇచ్చింది. ఆ వీడియో ఇప్పుడు యమ వైరల్ అవుతున్నది.

## స్పోర్ట్స్

### లక్నోపై విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న ఆర్సీబీ

**ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పిన DK**



**తెలంగాణవీణ, క్రీడలు :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మెరుగైన ప్రదర్శన కొనసాగిస్తోంది. మంగళవారం లక్నో సూపర్ జెయింట్స్ పై జరిగిన మ్యాచ్ లో ఆర్సీబీ ఘన విజయం సాధించి తొలి క్వాలిఫయర్ కు అర్హత సాధించింది.మే 29న జరిగే మొదటి క్వాలిఫయర్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ తలపడతాయి. ఈ మ్యాచ్ కంటే ముందు ఆర్సీబీకి ఆ జట్టు మెంటర్ దినేష్ కార్తీక్ గుడ్ న్యూస్ చెప్పాడు. స్టార్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ క్వాలిఫైయర్ ఆడతాడంటూ అదిరిపోయే న్యూస్ చెప్పాడు.ఎల్ఎస్‌జీతో జరిగిన మ్యాచ్ తర్వాత డీకే మాట్లాడుతూ, జోష్ హేజిల్‌వుడ్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని, తదుపరి మ్యాచ్‌లో మైదానంలోకి దిగడానికి సిద్ధంగా ఉన్నాడని చెప్పాడు. దీని ప్రకారం, పంజాబ్ కింగ్స్‌తో జరిగే మ్యాచ్‌లో హేజిల్‌వుడ్ RCB కి తిరిగి వస్తాడని ప్రకటించారు.ఇంతలో, జోష్ హేజిల్‌వుడ్ అందుబాటులో లేకపోవడంతో RCB బౌలింగ్ ప్రదర్శన పేలవంగా ఉంది. ముఖ్యంగా గత రెండు మ్యాచ్‌ల్లో ఆర్సీబీ పేసర్లు ఆశించిన స్థాయిలో రాణించలేదు. హేజిల్‌వుడ్ ఇప్పుడు ప్లేఆఫ్‌లోకి ప్రవేశించడంRCB కి ప్లస్ పాయింట్.ఎందుకంటే ఈ ఏడాది ఐపీఎల్‌లో ఆర్‌సిబి తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ జోష్ హేజిల్‌వుడ్. గత 10 మ్యాచ్‌ల్లో హాజిల్‌వుడ్ 36.5 ఓవర్లు బౌలింగ్ చేసి మొత్తం 18 వికెట్లు పడగొట్టాడు. అతను మొత్తం 103 డాట్ బాల్స్ బౌలింగ్ చేయడం ద్వారా కూడా మెరిశాడు. అందువల్ల, జోష్ హేజిల్‌వుడ్ రాక RCB బౌలింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేస్తుందనడంలో సందేహం లేదు.

# ఆ హీరోయిన్ భర్త అంటే నాకు చాలా ఇష్టం..

## ఛాన్స్ వస్తే వదులుకోను.. మనసులో మాట చెప్పిన అలియా



తెలంగాణవీణ, సినిమా :

బాలీవుడ్ అందాల భామ అలియా భట్ తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే.. హిందీలో స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతున్న ఈ ముద్దుగుమ్మ సౌత్ సినిమాల్లో నటించడానికి ఎప్పుడూ రెడీగా ఉంటుంది. ఇప్పటికే తెలుగులో రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఆర్ఆర్ఆర్ సినిమాలో నటించి మెప్పించింది. ఆర్ఆర్ఆర్ సినిమాలో అలియా కనిపించేది కొద్దిసేపే అయినా తన నటనతో ప్రేక్షకులను విశేషంగా కట్టుకుంది. ఇక ఈ అమ్మడు నటించిన సినిమాలు తెలుగులోనూ డబ్ అవుతున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ను పెళ్లాడిన అలియా.. ఇప్పటికీ సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు కూడా చేసి మెప్పిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా అలియా తన అభిమాన నటుడు ఎవరో తెలిపింది. అంతే కాదు అతనితో సినిమా చేయడనికి ఈగర్ గా ఎదురుచూస్తున్నా అని తెలిపిందిఅలియా భట్ ఇటీవలే కేన్స్‌లో లో మురిసింది. తన అందంతో కేన్స్‌లో రెడ్ కార్పెట్ పై హంసల హొయలు ఒకలబోసింది అలియా.. కాగా ఓ ఇంగ్లీష్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అలియా మాట్లాడుతూ.. తన అభిమాన నటుల గురించి తెలిపింది. ఈ క్రమంలోనే తనకు మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ అంటే చాలా ఇష్టమని తెలిపింది. ఫహద్ తాను ఆరాధించే నటుల్లో ఒకరని చెప్పుకొచ్చింది ఈ చిన్నది. అలాగే .. ఫహద్ నటించిన సినిమాల్లో ఆవేశం సినిమా అంటే తనకు చాలా ఇష్టమని తెలుపుతూ.. అవకాశం వస్తే తప్పకుండా ఆయనతో కలిసి నటిస్తాను అని చెప్పుకొచ్చింది. ఇక సినిమాల విషయానికొస్తే ఇప్పుడు భాషలతో సంబంధం లేకుండా ప్రేక్షకులు అన్ని సినిమాలను ఆస్వాదిస్తున్నారు. చిత్రపరిశ్రమలు అన్ని ఒకే యూనిట్ అని నేను కరోనా సమయంలో తెలుసుకున్నా అని చెప్పుకొచ్చింది అలియా. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ లవ్ అండ్ వార్ అనే సినిమాలో నటిస్తుంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.







# ప్రభాస్ 'స్పిరిట్' ఆఫర్

## వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న బ్యూటీ

తెలంగాణవీణ, సినిమా :

ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కబోతున్న పాన్ ఇండియా చిత్రం స్పిరిట్‌లో కథానాయికగా యానిమల్ భామ త్రిప్తి డిమ్రీ ఎంపికైన విషయం తెలిసిందే. దీపికా పదుకొణె స్థానంలో త్రిప్తి డిమ్రీ ఈ ప్రాజెక్ట్‌లోకి రావడంతో, ఆమెకు కెరీర్‌లోనే అత్యధిక పారితోషికం అందుతోందని వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తల మధ్య త్రిప్తి డిమ్రీ తన వెకేషన్ ఎంజాయ్ చేస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.'యానిమల్' సినిమాతో ఒక్కసారిగా స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న ఈ భామ.. ఇప్పుడు 'స్పిరిట్' సినిమాతో ప్రభాస్ సరసన నటించే అవకాశం దక్కించుకున్నారు. మొదట ఈ పాత్ర కోసం దీపికా పదుకొణెను సంప్రదించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నారు. ఆ స్థానంలో త్రిప్తి డిమ్రీని ఎంపిక చేశారు. నివేదికల ప్రకారం, దీపికా పదుకొణె 'స్పిరిట్' కోసం దాదాపు రూ. 20 కోట్ల పారితోషికం డిమాండ్ చేయగా, త్రిప్తి డిమ్రీ రూ. 4 నుండి 6 కోట్ల మధ్య అందుకుంటున్నారని సమాచారం. ఇది ఆమె కెరీర్‌లోనే ఇప్పటివరకు అందుకున్న అత్యధిక పారితోషికం అని తెలుస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు త్రిప్తి డిమ్రీ ఎంతో ఆనందంగా ఉన్నారు. ప్రస్తుతం వెకేషన్‌ను ఆస్వాదిస్తూ, తన సోషల్ మీడియాలో "నా హృదయం నిండిపోయింది" అని పోస్ట్ చేశారు. ఈ వ్యాఖ్యలు ఆమెకు 'స్పిరిట్' అవకాశం పట్ల ఎంత సంతోషంగా ఉన్నారో స్పష్టం చేస్తున్నాయి. 'స్పిరిట్' ఒక పోలీస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ప్రభాస్ ఇందులో పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. సందీప్ రెడ్డి వంగా తనదైన మార్క్ యాక్షన్, ఎమోషన్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రం 2026లో విడుదలయ్యే అవకాశం ఉంది.


# టాటూలు వేయించుకోకండి..

## అభిమానులకు సమంత కీలక సలహా



తెలంగాణవీణ, సినిమా :

టాలీవుడ్ అగ్రతార సమంత రూత్ ప్రభు టాటూల విషయంలో తన అభిమానులకు కీలకమైన సలహా ఇచ్చింది. మీరు ఎప్పటికీ, ఎప్పటికీ టాటూ వేయించుకోవద్దు అని ఆమె చెప్పుకోచ్చారు. కాగా ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. గతంలో సమంత తన శరీరంపై మూడు టాటూలు వేయించుకున్న విషయం తెలిసిందే. వీటిలో రెండు ఆమె మాజీ భర్త నాగ చైతన్యకు సంబంధించినవి కావడం గమనార్హం.ఆమె తొలి సినిమా 'ఏ మాయ చేశావే' పేరులోని మొదటి అక్షరాలు YMC ఆమె మెడ వెనుక భాగంలో ఉన్నాయి. 'Chay టాటూ: ఆమె పక్కటెముకల మీద నాగ చైతన్య ముద్దు పేరు ' అని పచ్చబొట్టు వేయించుకున్నారు. రెండు బాణాలు: ఆమె మణికట్టుపై రెండు బాణాల గుర్తు ఉంటుంది. దీని అర్థం "మీ స్వంత వాస్తవికతను సృష్టించుకోండి" . ఇదే టాటూ నాగ చైతన్యకు కూడా ఉంది. అయితే నాగ చైతన్యతో విడాకుల తర్వాత, సమంత తన టాటూల పట్ల పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేసింది. గతంలో ఇన్‌స్టాగ్రామ్ సెషన్‌లో ఒక అభిమాని టాటూ ఆలోచనల గురించి అడిగినప్పుడు, ఆమె తన అభిమానులకు సలహా ఇస్తూ "ఎప్పటికీ, ఎప్పటికీ టాటూ వేయించుకోవద్దు" అని చెప్పుకోచ్చింది.




# కన్నప్ప నుంచి 'శ్రీకాళహస్తి' ఫుల్ సాంగ్ విడుదల

తెలంగాణవీణ, సినిమా :

టాలీవుడ్ నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'కన్నప్ప' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, విడుదలకు నెల రోజుల సమయం మాత్రమే ఉండటంతో ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేశారు మంచు విష్ణు. ఈ నేపథ్యంలోనే సినిమాలోని ఒక ప్రత్యేక భక్తి గీతాన్ని తాజాగా విడుదల చేశారు మేకర్స్.'కన్నప్ప' చిత్రం నుండి "శ్రీకాళహస్తి" అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ భక్తి గీతానికి ఒక ప్రత్యేక ఆకర్షణ తోడైంది. మంచు విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా ఈ పాటను ఆలపించారు. వారి గాత్రం ఈ పాటకు మరింత ఆధ్యాత్మికతను జోడించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. స్టీఫెన్ దేవస్సీ ఈ పాటకు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ ఆధ్యాత్మిక గీతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటూ, సినిమాపై అంచనాలను పెంచుతోంది.ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ మరియు అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మించారు. భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్, మంచు మోహన్ బాబు, మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్, శరత్‌కుమార్, అర్పిత్ రంకా, ప్రీతి ముఖుందన్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పౌరాణిక నేపథ్యంలో తెరకెటక్కిన ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందడం ఖాయమని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

# తేజ సజ్జా, మంచు మనోజ్ 'మిరాయ్' టీజర్ వచ్చేసింది



హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న యువ నటుడు తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మిరాయ్ . మంచు మనోజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా, మైథాలాజికల్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్-అడ్వెంచర్‌గా రాబోతుంది. తాజాగా ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు.టీజర్ చూస్తుంటే.. మౌర్య చక్రవర్తి అశోకుడికి సంబంధించిన రహస్యాలు, తొమ్మిది రహస్య గ్రంథాలు, ఒక శక్తివంతమైన ఆయుధం 'మిరాయ్' చుట్టూ ఈ కథ అల్లుకుని ఉంది. మానవజాతిని నాశనం చేయాలని చూస్తున్న ఒక చీకటి శక్తిని అడ్డుకోవడానికి తేజ సజ్జా పోరాడుతుంటాడు. ఈ చీకటి శక్తికి అధిపతిగా మంచు మనోజ్ 'ది బ్లాక్ స్వార్డ్' గా భయంకరమైన విలన్ పాత్రలో నటిస్తున్నారు. టీజర్‌లో మనోజ్ పవర్ఫుల్ లుక్, యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచాయి. విజువల్ ఎఫెక్ట్స్, యాక్షన్ సన్నివేశాలు, భారీ విజువల్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. తేజ సజ్జా అమాయకుడిగా కనిపించి, ఆ తర్వాత సూపర్ యోధుడిగా మారే పరిణామక్రమం, రైలుపై యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తున్నాయి. రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రియా సరన్, జయరామ్, జగపతి బాబు వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

Published and printed by ulloju Srinivas on behlf of Veena publications printed at telangana Veena plot no.204 Maitri apartments.opp BSNL office ECIL kapra,med responsible for selection of news under the prb act, phone number 040 35668720 rni reg no.teltel/2280 reproduction in whole or in part without written